జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖిమ్మం
గురువారం 5 నవంబర్ 2026
పేజీలు : 8

డోలమైట్, జీపీ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి.

సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ.



4



చేతికొచ్చే దశలో పంట నష్టం

- తుఫాను దెబ్బకు నీట మునిగిన వరి
- కల్లూరు మండలం లో రైతుల ఆవేదన
- వందల ఎకరాల్లో వరి పంటకు ముంపు

కల్లూరు, నవంబర్ 04 : ప్రజా జ్యోతి

మురుసు తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు ఈదురు గాలులు కల్లూరు మండల రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఎన్నో నెలలుగా కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికి వచ్చే సమయంలో వర్షపు నీటిలో మునిగిపోవడంతో - మిగతా 2లో



చివరికి కన్నీళ్లే

ముంచిన మురుసు తుఫాన్..

వరస తుఫాన్లలతో రైతు అల్లకల్లోలం!

చేతికొచ్చిన పంట నీటి పాలు

కన్నీరు మున్నీరవుతున్న రైతాంగం

ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



చేతికొచ్చే దశలో పంట నష్టం..

-మొదటిపేజీ తరువాయి

రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని కప్పల బంధం లింగాల చైతన్య నగర్ ప్రాంతాల్లో వరి పొలాలు నీయటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక అన్నదాతలు లబోదిబోమంటున్నారు మరోవైపు కనిగిరి గుట్టల నుంచి వంకర వాగు ద్వారా భారీ వరద నీరు ప్రవహించడంతో భారీ నష్టంతో వరి నీట మునిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా పొలాల్లోకి వరద నీరు చరణతో పంటలు నీటిలో మునిగిపోయాయి మరికొద్ది రోజుల్లో కోతకు వస్తుందనుకున్న పంట కళ్ళముందే నీటిపాలవుతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

పొంగిపొర్లుతున్న పెద్ద చెరువు అలుగు..

ప్రమాదం పొంచి ఉందా

భారీ వర్షాలు వార్త ప్రవాహంతో కల్లూరు పెద్ద చెరువు నిండుకుండలా మారి అలుగు పొంగిపొర్లుతోంది కల్లూరు లక్ష్మీపురం మధ్య ఉన్న రహదారిపై చెరువులు నీరు ప్రవహించే పరిస్థితి నెలకొంది వరద ప్రవాహం మరింత పెరిగితే వంతెన పైనుంచి నీరు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు పాదచారులు భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వరద ఉధృతి పెరిగి వంతెన పైనుంచి నీరు ప్రవహించే పరిస్థితి ఏర్పడితే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని అవసరమైతే రాకపోకలను నియంత్రించాలని కోరుతున్నారు ప్రమాద హెచ్చరిక పోటీలు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సంబంధిత శాఖ సిబ్బంది అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదాతకు అండగా నిలవాలి

ఒకవైపు చేతికొచ్చిన వరి పంట నీట మునిగి రైతులు నష్టపోతుండగా మరో వైపు చెరువులు వాగులు పొంగిపొర్లడంతో గ్రామీణ ప్రాంతాల్లో వరద భయోందోళనలు నెలకొన్నాయి. వ్యవసాయ రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించిన రైతులు కోరుతున్నారు. పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపడంతో పాటు అర్హులైన రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి అధికారుల తక్షణమే స్పందించాలని కల్లూరు మండల రైతంగం, రైతు సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: సైబర్ జాగృత దివస్ లో భాగంగా ఈరోజు బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి.సిహెచ్. ఆర్.వి. ఫణీందర్ సూచనల మేరకు,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ బి .రవి కుమార్ సైబర్ నేరాలపై , అవగాహన కార్యక్రమాన్ని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ , టేకులపల్లి, ఖమ్మం లో కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించినారు . దీనిలో భాగంగా)అడ్వర్టయిజ్ మెంట్ ఫ్రాడ్ ఐడెంటిటీ తెఫ్ట్ ఫ్రాడ్, బిజినెస్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ లోన్ యాప్ అర్రాస్మెంట్,బ్లాక్ మెయిల్ , గురుంచి తెలిపారు. ఎవరు అయిన సైబర్ క్రైమ్ కి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సాప్ , టేలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటపి లు,బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమములో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఎస్. ఐ. ఎం .విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ యం.ప్రసాద్, మహిళా పోలీస్ నాగేంద్రమ్మ, అఫ్సనా, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్,ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎ . రీనాధరి దేవి ,కాలేజీ ఫ్యాకల్టీ విద్యార్థులు హాజరు అయ్యారు.

ప్రకృతి ప్రకోపానికి బలైన పంటలు...
దెబ్బతిన్న ఇల్లు, పొంగి పొర్లిన చెరువులు

మురసు ప్రభావతం తో నష్టపోయిన పంటలు









సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి) మురసు తుఫాన్ ప్రభావం కారణంగా, అతిగా వర్షాలు పడటంతో రైతులకు చేతికి వచ్చిన పంట నాశనం కావడం పట్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆరుగాలం పండించిన పంట తుఫాను ప్రభావంతో నేలకొరకడంతో, గింజలు పట్టిన పంట రాలిపోవడంతో రైతు ఆవేదన అంతా ఇంతా కాదు.మురసు ప్రభావం కారణం గా పట్టణ సమీపంలోని తామర చెరువు అలుగు పారడంతో, కాకర్లపల్లి రోడ్ లో గల గాడిదల వాగు రోడ్డుపైకి నీరు రావడంతో రాకపోకలు స్తంభించాయి. బేతుపల్లి పంచాయతీలో గల పెం కుటిల్లు ఎడతెరిపిలేని వర్షం కారణంగా కుప్ప కూలి సుమారు రూ..2 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించింది. ఈ విషయా న్ని తెలుసుకున్న సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని సమాచారాన్ని సంబంధిత తాసిల్దార్ కి అందజేశారు. అదే గ్రామంలో పలుచోట్ల చెట్లు పడి, రాకపోకలు అంతరాయం ఏర్పడడంతో ఆయనే ప్రత్యేకంగా చెట్లను తొలగించి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సరి చేసినారు. రాజీవ్ కాలనీలో నీటి ప్రవాహం ఎక్కువగా కావడంతో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి రాజీవ్ కాలనీ, కిష్టారం వాగు దగ్గర రాకపోకలకు నిలిపివేయడంతో, ఎటువంటి ప్రాణం నష్టం కూడా జరగకుండా కాపాడినారు. ఈ విధంగా తుఫాను రావటం రైతుల నష్టపోవడం వలన, రైతులందరూ వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లడంతో, ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకుంటున్నారు.

మురుసు తుఫాను ముంచిన పంట

వేంసూరు మండలంలో నీట మునిగిన పంట పొలాలు





వేంసూర్ ప్రజా జ్యోతి నవంబర్ 4 మూలిగే నక్క పై తాటికాయ పడినట్టు అన్న సామెతలా అసలే కరువు అందులో ఏలినోవా ప్రభావం పండించిన పంట చేతి కొచ్చిన సమయంలో తుపాన్ ప్రభావం రైతుకు కన్నీళ్లు మిగిల్చి వెళ్ళింది కరువు కొరల్లో చిక్కుకున్న రైతు అక్కడక్కడ ఆడపాదడప పంటలు వేసుకున్నారు పంట చేతికొస్తాయని రైతు ఆశలతో ఎదురుచూస్తున్నసమయంలో ఒక్కసారిగా మురుసు తుఫాను ప్రభావంతో వేంసూరు మండలంలో పంటలన్నీ నీట మునిగాయి మురుస తుపాను ప్రభావం మండలంలో అంత ఇంత కాదు ఎల్నీవా ప్రభావంతో చాలా మట్టుకు పంటలు వేయలేదు రైతులందరూ పంట విడిచి వేరే పనులు చేసుకుంటున్నారు చెదురు ముదురుగా పంటలు వేశారు ఒక్కసారి గా వచ్చిన తుపాన్ ప్రభావం తో మండలంలో అన్ని ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి వరద తాకిడికి పంటలు కొట్టుకుపోయాయి మొక్కజొన్న చాలా ప్రాంతాల్లో పూర్తిగా పాడైపోయింది ఈమురుసు ప్రభావం వలన వందలాది ఎకరాల్లో చాలా పంటలు కొట్టుకుపోయాయి చేతికి వచ్చిన పంట సైతం పూర్తిగా పాడైపోయింది నెలలో చేతికి వచ్చే పంట పూర్తిగా మునిగిపోయాయి పత్తి రైతులతీవ్ర నష్టం వాటిల్లింది మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు ప్రభావంతో పత్తి పంట పూర్తిగా పాడైపోయింది ఆంధ్ర రాష్ట్రాల్లో ఈ తుఫాను ప్రభావం వల్ల పలు ప్రాంతాలు నష్టపోయాయి ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దు మండలం కావటంతో మండలంలో ఈ తుఫాను ప్రభావము చాలా ఎక్కువగా ఉంది మూడు రోజుల నుండి ఒకటే వర్షం కొన్నిచోట్ల ఇళ్లలో నీళు ళ్ చేరాయి రోడ్లు పాడైపోయాయి డ్రైనేజీలు పాడైనాయి వాగుల వంకలు పొర్లుతున్నాయి కొన్నిచోట్ల పెద్దపెద్ద చెట్లు ఈదురుగాలి వల్ల నేలకొరిగాయి తుపాన్ ప్రభావంతో వేంసూర్ మండలంలో చాలావరకు మండలంలో చాలా పంటలు మరియు చాలా ఆస్తి నష్టం జరిగింది మరి ముఖ్యంగా రైతు ఈ తుపాన్ కన్నీళ్లు మిగిల్చి వెళ్ళిపోయింది ఇంకో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో ఒక్కసారి గా మురుసు వల్ల రైతు కళ్ళల్లో కన్నీళ్లే మిగిలాయి ఒక్కసారిగా వచ్చిన ఈ తుఫాను రైతులకు కష్టాలు మిగిల్చి వెళ్ళిపోయింది ఈ సంవత్సరం వాన లేక రైతులు చాలా ఇబ్బంది పడుతూ అడపాదడప అక్కడక్కడ ఫైర్లు వేసుకున్నారు ఈ ఫైర్ల చేతి కొద్ది సమయంలో ఒక్కసారిగా ఉరుము పడినట్టు ఈ తుఫాను పడి పంటలన్నీ నష్టపోయింది రైతన్నకు జరిగిన నష్టం ఎంత రైతన్న కష్టం ఎంత అధికారులు స్పందించాలని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు

వేంసూరు మండల రైతాంగానికి సాగునీటి వరం

ఎన్టీఆర్ కాలువ ద్వారా నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

రైతుల సాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా బేతుపల్లి పెద్ద చెరువు నుంచి వేంసూరు మండలానికి నీటి విడుదల





వేంసూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి సత్తుపల్లి నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భరోసా కల్పించే దిశగా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు నుంచి ఎన్టీఆర్ కాలువ ద్వారా వేంసూరు మండలానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వేంసూరు వద్ద ఎన్టీఆర్ కాలువలో ప్రవహిస్తున్న జలాలకు పసుపు, కుంకుమ జల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలనే సంకల్పంతో నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సాగునీరు రైతాంగానికి ఎంతో కీలకమని, సమయానికి నీరు అందితే పంటలు సమృద్ధిగా పండడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, భీమ్సారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

6 గ్యారంటీలు అమలు ఎక్కడ


అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్, నవంబర్ 4(ప్రజా జ్యోతి): 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారీ అంచనాల మధ్య అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు అన్నారు మంగళవారం గోవిందాపురం ఎల్ గ్రామంలో చిరునోముల ,ముష్టికుంట్ల, గోవిందపురం ఎల్ గ్రామాల సంయుక్త సమావేశం కొంగర భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శంలో ఆనందరావు మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఎన్నో సంక్షేమ హామీలు ఇచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా ప్రకటించినప్పటికీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత వంటి పథకాలు ప్రజల్లో విశేషమైన ఆశలు రేకెత్తించాయని, ముఖ్యంగా మహిళలు రైతులు నిరుద్యోగ యువత దళితుల వంటి వర్గాలు ఈ హామీలను ఆశగా సూపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయి కట్టుబడి లేదని ఆ వైపున ఆలోచన కూడా చేయటం లేదని ఆయన విమర్శించారు. కొన్ని పథకాలు పాక్షికంగా అమలవుతున్న మరికొన్ని ఇప్పటికీ ప్రారంభ దిశలోనే ఉన్నాయని, మహాలక్ష్మి పథకం కాంగ్రెస్ హామీలు అత్యంత ఆకర్షణీయమైనదని, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, 500 గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి హామీలు ఇందులో ఉన్న ఈ పథకంలో ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిన నగదు సహాయం ఇంకా అమలు కాలేదని గ్యాస్ సబ్సిడీ కూడా అపరిమితంగా అమలవుతుందని, దీనితో మహిళల్లో అసంతృప్తి ఇంకా పెరుగుతూనే ఉంది ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి పూర్తి రూపం రాకపోవడం ప్రభుత్వంపై అనేక ఆశలు సన్నగి ల్లుతుందని రైతుల్లో కూడా నిరాశను కలిగిస్తుంది. కొత్త పథకాలు పాత హామీలు అనే విమర్శ బలంగా వినిపిస్తుందని ఇందిరమ్మ ఇల్లు రెండోదశ ఇంకా ప్రారంభం కాలేదు. గతంలో కట్టించిన ఇళ్లకు బిల్లులు కూడా అక్కడక్కడ రాని సంఘటనలు కూడా వినిపిస్తు న్నాయి. భూమి నిధుల సమస్యలతో ఇళ్ల నిర్మాణం ముందుకు సాగటం లేదని దళితులకు భూ పంపిణీ ప్రత్యేక చట్టాలు తీసుకు రావడం వంటి హామీలు కూడా పెద్దగా ముందుకు సాగటం లేదని, మరి ముఖ్యంగా రోహిత్ వేముల చట్టం అంటే కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలకు దారితీస్తుంది. మొత్తం మీద చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రజల్లో అంత ఆశాజనకంగా లేదని కానీ వాటి అమల్లో స్పష్టత, వేగం, సమగ్రత లోపించటం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన విమర్శించారు. ఈ సమా వేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రామారావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకిన పవన్, గుంపుల జయరాజ్, తమ్మారపు వెంకటేశ్వర్లు ,బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బ్రహ్మం పాల్గొన్నారు.

ఖమ్మంలో ఉచిత వైద్య శిబిరం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి 'జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం, మూత్రపిండాల వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగింది.?ఈ శిబిరంలో మొత్తం 62 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.మధుమేహ సంబంధిత పరీక్షలు 28 కేసులు ఉపవాస రక్త చక్కెర 28,భోజనానంతర రక్త చక్కెర 28, ఎఎా1జ 27. ?మూత్రపిండాల సంబంధిత పరీక్షలు 34 కేసులు: క్రియేటినిన్ 24, హీమోగ్లోబిన్ 21, యూరియా 3, సి యు ఈ పరీక్షలు 3,?ఈ సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ఎండీ,గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల మరియు ఆసుపత్రి చైర్మన్,ఎంబీబీఎస్, డి.డైబ్ వైద్యులు డాక్టర్ జంగాల స్వాతి మాట్లాడుతూ 2017 ప్రపంచ ఆరోగ్య దినోత్స వం రోజున స్థాపించబడిన ఈ ఫౌండేషన్ ద్వారా నిరంతరం కాలేయ రక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. హెపటైటిస్-బి పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా కాలేయ క్యాన్సర్ వంటి ముప్పుల నుండి రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని నింపుతున్న ఈ కార్యక్రమంలో క్లినిక్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో రైతుల అల్లకల్లోం...!!




నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రజా జ్యోతి: మండలం లోని వివిధ గ్రామాల లో వరస తుఫాన్ తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. చేతికి వచ్చిన పంట కళ్ల ముందే నీటి పాలవుతుంటే కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం తదితర గ్రామాలలో బుధవారం ఏవో యం.రాధ వాలిన పంటలను పరిశీలించారు. మంగాపురంతండా లో సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి లు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులను ఓదార్చారు. మండలం లోని అనేక గ్రామాలలో పంటలు నేలవాలి నీటిలో మునిగిపోయాయి. రైతులు ఆందోళన చెందుతున్నారు.

చి "వరి" కి క "న్నీళ్లే"

నవంబర్ 4 ప్రజా జ్యోతి : మురుసు తుఫాన్ అన్నదాతలను అల్లకల్లోలం చేసింది. కోత దశలో ఉన్న పంటను దెబ్బతీసింది. ఖమ్మం జిల్లాలో వరి పంట ముంపు భారిన పడింది. వీదురు గాలులకు వరి పంట నేలకొరిగింది. వరి కంకులు నీటిలో తేలుతున్నాయి. నీటి పాలైన వరి పంటను చూసిన రైతన్న కన్నీటి పర్యంతమవుతున్నారు. మరో రెండు రోజల పాటు వర్షం ఉందన్న వార్త రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. మరలా వర్షం వస్తే పంట పూర్తిగా దెబ్బ తింటుంది. ధాన్యం రంగు మారడంతో పాటు మొలకలు వచ్చే ప్రమాదం ఉంది. ఎల్ నినో కారణంగా ఖరీఫ్ లో తీవ్ర వర్షాభావం నెలకొంది. రైతులు అష్ట, కష్టాలు పడి వరి సాగు చేశారు. ఎకరాకు రూ 30 నుంచి 40 వేలు చొప్పున పెట్టుబడి పెట్టారు. పైరు ఎండి పోకుండా కాపాడుకోవడానికి ఆయిల్ ఇంజన్లు, జనరేటర్లు సహాయంతో నీటిని పంట పొలాలకు పెట్టి భగీరథ ప్రయత్నం చేశారు. ఇన్ని ప్రయత్నాల తర్వాత ప్రస్తుతం వరి పంట కోత దశకు వచ్చింది. రేపో మాపో కోతకు సిద్ధమవుతున్న సమయంలో మురుసు తుఫాన్ తో రైతుల కల చెదిరింది. మార్కెట్ లో ధాన్యం కు మంచి ధర ఉండటంతో రైతులు ఆనందంలో ఉన్నారు. పెట్టుబడికి తెచ్చిన అప్పులు పోగా కొంత మిగులుతోందని ఆశపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో వరస తుఫాన్లు దెబ్బతీశాయి. గత నెల అర్నాబ్ తుఫాన్ తో కొంత దెబ్బ తిన్నది దాని నుంచి కోలుకోక ముందే మురుసు తుఫాన్ రూపంలో మరో దెబ్బ తీసింది. రైతు కళ్ల ముందే చేతికొచ్చిన పంట నీటి పాలవడంతో కన్నీరు, మున్నీరవుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో పక్షపాతం చూపకండి



చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని

నిజమైన పేదవారిని లబ్ధిదారులు గా గుర్తించాలి

చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో స్పెషల్ ఆఫీసర్ ను నిలదీసిన గ్రామస్తులు

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

కోరిన చొప్పకట్లపాలెం గ్రామస్తులు

బోనకల్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పక్షపాతం చూపకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉపసర్పంచ్ పల్లా కొండలరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు వచ్చిన స్పెషల్ ఆఫీసర్ పసునూరి వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తుండగా ఆ గ్రామస్తులు నిలదీశారు. చొప్పకట్లపాలెం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆ గ్రామస్తులు అధికారులను కోరారు. అర్హులైన పేదలకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంపై వారు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో అత్యంత పేదరికంలో నివాస యోగ్యం కానీ పరిస్థితిలో ఉన్నవారు సుమారు 20 కుటుంబాలు ఉన్నారని, వారు ఇల్లు లేక నానా అవస్థలు పడుతున్నారని మా గ్రామంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అర్హులైన పేదవారీని ఇందిరమ్మ ఇళ్ల ఎల్ 1 జాబితాలో అర్హులుగా గుర్తించారని అన్నారు. అయినప్పటికీ మా గ్రామంలో రెండు దఫాలుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. రెండుసార్లు కూడా అర్హులైన పేదవారికి కాకుండా ఒక్క పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని వారు తీవ్రంగా మండిపడ్డారు. రెండోసారి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేదలకంటే ధనవంతులే ఎక్కువగా ఉన్నారని ఆ గ్రామస్తులు మండిపడుతున్నారు. కావున మా యందు దయవుంచి ఇందిరమ్మ ఇళ్ల మంజులలో జరిగిన అవకతవకలపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అనర్హులను తొలగించి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదవారిని గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు.

ఏఎన్ఎం కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల గడువు నవంబర్ 10 వరకు పొడిగింపు

ప్రిన్సిపాల్ అనురాధ దేవి

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 17 ఏళ్లు నిండిన మహిళా అభ్యర్థులు అర్హులు

నవంబర్ 16 నుంచి తరగతులు ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం ప్రభుత్వ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) ట్రైనింగ్ స్కూల్ లో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం ఏఎన్ఎం శిక్షణ కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు నవంబర్ 10 వరకు పొడిగించినట్లు, అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ గ్రూపు మహిళ అభ్యర్థులైనా, 17 సంవత్సరాలు నిండిన వారు ఈ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు తెలంగాణ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారిక వెబ్‌సైట్ www.chfw.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ రుసుము రూ. 200 ను ఏదైనా జాతీయ బ్యాంకు ద్వారా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిమాండ్ డ్రాఫ్ట్‌ను హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా "కమీషనర్ అఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ , తెలంగాణ , హైదరాబాద్ " పేరుతో తీసుకోవాలని పేర్కొన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు పత్రాన్ని, అవసరమైన ధృవపత్రాల ప్రతులతో పాటు నవంబర్ 10లోగా ప్రభుత్వ మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ పాఠశాల ప్రిన్సిపాల్‌కు లేదా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.దరఖాస్తుతో పాటు పదవ తరగతి, ఇంటర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివినట్లు తెలిపే అధ్యయన, అవసరమైన నివాస ధృవీకరణ పత్రం జత చేయాలని తెలిపారు.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నవంబర్ 15 నాటికి పూర్తి చేయనున్నట్లు, తరగతులు నవంబర్ 16 నుంచి ప్రారంభమవుతాయని ప్రిన్సిపాల్ పి. అనురాధ దేవి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8919393686, 8374706381 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డోలమైట్, జీపీ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి.

సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ.

కారేపల్లి, నవంబర్ 3, ప్రజా జ్యోతి

సింగరేణి మండల పరిధిలోని మాధారం డోలమైట్ మైన్స్ భూ నిర్వాసితులు, కాంట్రాక్ట్ కార్మికులు, జీపీ వర్కర్ల సమస్యలపై మాధారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ కుమార్ అధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వినతిపత్రం అందజేశారు. బుధవారం మంత్రిని కలిసిన బాధితులు భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. నిర్వాసితులతో చిన్నచిన్న సోసైటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నామ మాత్రం పనులు కల్పిస్తున్నారని తెలిపారు. సోసైటీలకు పనులు కేటాయించక పోవటంతో దానిపై ఆధారపడిన నిర్వాసిత కుటుంబాలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు. మైన్స్ పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు, ఇతర సౌకర్యాల కల్పనలో వివక్షత ఉందని తెలిపారు. పల్లెలలో పారిశుధ్యం పై నిరంతరం పని చేసే జీపీ కార్మికులకు సరైన వేతనాలు, భీమా, రక్షణ వస్తువులు అందేలా కృషి చేయాలని వినతిలో కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి ఆర్డీవో తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గుర్రం నరసింహారావు, తన్నీరు మధుసూదన్, రవి నాయక్ తదితరులు ఉన్నారు.

తుఫాను ప్రభావంతో రైతన్నకు కష్టకాలం.







కారేపల్లి నవంబర్ 4, ప్రజా జ్యోతి : సింగరేణి మండలంలో గత రెండు రోజుల నుంచి తుఫాను ప్రభావంతో అధిక వాన పడుతున్నది, దీనితో మండలంలో చేతికి అందవొచ్చిన పత్తి,వరి పంటలు విపరీతంగా దెబ్బతిన్నాయి. అలాగనే మిర్చి తోటలు భూమి ఊటలు పుట్టి గాలికి కింద పడిపోయాయి, దీంతో రైతన్నలు అప్పులు తెచ్చి అధిక పెట్టుబడులు పెట్టి పంట పండుతుందని ఆశతో చేతికొచ్చే టైంలో తుపాను ప్రభావం వల్ల నష్టం జరగడంతో రైతు ఆవేదన వర్ణాతీతం. అసలే ఎల్ ని నో ప్రభావంతో వర్షాకాలం రుతుపవనాల ప్రభావంతో పడాల్సిన వర్షాలు రాక నీటి ఎద్దడి ఏర్పడ్డది, ఆ సమయంలో రైతులు ఎంతో శ్రమతో నీటి వనరులను కల్పించుకొని పెట్టుబడులు పెట్టి పంటను పండిస్తే తీరా చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోవటంతో రైతులు అధిక నష్టపోయి హార్దిక ఇబ్బందులతో కుదేలయ్యే పరిస్థితి ఏర్పడ్డది.

దీపావళికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

అన్ని శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమన్వయ సమావేశం





కల్లూరు, నవంబర్ 04 : ప్రజా జ్యోతి దీపావళి పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకునేలా ముందస్తు చర్యలు చేపట్టేందుకు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాణాసంచా విక్రయాలకు అనుమతులు తాత్కాలిక విక్రయ కేంద్రాల ఏర్పాటు అగ్ని ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నియంత్రణ విద్యుత్ భద్రత అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా విక్రయాలు జరగకుండా పరిరక్షించడం లైసెన్సులు పొందిన వ్యాపారుల భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడంపై అధికారులకు సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ ప్రజల ప్రాణ ఆస్తి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో దిశనిర్దేశం చేశారు.

పిట్టల సీతమ్మకు ఘన నివాళి

నివాళులర్పించిన బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ



బోనకల్, నవంబర్ 4 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలకులపల్లి సాంబయ్య అత్తగారైన పిట్టల సీతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. బుధవారం సీతమ్మ దశదినకర్మకు బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరై పిట్టల సీతమ్మ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... సీతమ్మ ఎప్పుడు ఆప్యాయతతో పలకరించే వ్యక్తి అని ఆమె మరణం వారి కుటుంబానికి తీరని లోటని అని అన్నారు. నివాళులర్పించిన వారిలో బోనకల్ మాజీ సహకార సంఘం అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు మోర్ల శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి,లేనిది అడిగి తెలుసుకున్నారు.అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిప్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పిటిఎం

మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య



బోనకల్, నవంబర్ 4(ప్రజా జ్యోతి): నేడు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పిటిఎమ్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. ఇందులో సమ్మేటివ్ అసెస్మెంట్ -1 ఫలితాలు విశ్లేషించి విద్యార్థులకు హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందించడం జరుగుతుందనీ అన్నారు. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు . కావున ఈ పిటిఎం మీటింగ్ లో విద్యార్థుల తల్లిదండ్రులు అందరు పాల్గొని విద్యార్థుల యొక్క ఫలితాలను సమీక్షించ వలసిందిగా కోరారు.

ఆంధ్రా లో పురపాలక,నగరపాలకసంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మధిర తెలుగుదేశం శ్రేణులు.

మధిర ప్రజా జ్యోతి రెండున్నర సంత్సరాల సుపరిపాలన, బహుముఖ అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, నూతన పెట్టుబడులతో పారిశ్రామిక అభివృద్ధికి, ఆధునిక సాంకేతికతకు, నూతన ఉద్యోగాల కల్పనకు, ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని, ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పురపాలక, నగరపాలక ఎన్నికల్లో కూటమి పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో, మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన అభినందన సమావేశంలో, డాక్టర్ రామనాథం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు ఎన్నికలు నిలిపేందుకు కోర్టుల్లో రకరకాల కేసులు వేసారని, కేసులన్నీ కొట్టివేసిన తర్వాత, నామినేషన్లు తో పాటు ఎన్నికల సందర్భంలో కూడా భీభత్సం సృష్టించి కార్యకర్తల పై భౌతిక దాడులు కూడా చేసారని, ఎంత రెచ్చగొట్టినా సంయమనం పాటించమని చంద్రబాబు యిచ్చిన ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు ప్రశాంతంగా ఎన్నికల్లో పనిచేసారని తెలిపారు. గొడ్డలి పార్టీ కుత్సిత బుద్దులు, అనైతిక చర్యలు, స్వంత చెల్లికే ద్రోహం చేసిన జగన్ వైఖరిని , అసహ్యించుకున్న ప్రజలు ఏకపక్షంగా కూటమి పార్టీ కి ఘన విజయాన్ని అందించి, వైసిపికి కోలుకోలేని ఘోర పరాజయం మిగిల్చారని తెలిపారు. చంద్రబాబు,ప్రధాని మోడీ పవన్ కళ్యాణ్ గార్లకు అభినందనలు తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, ఒకవైపు కూటమి పార్టీల మధ్య పురపాలిక,నగరపాలికల కేటాయింపు, అభ్యర్థుల సర్దుబాటు, ఎన్నికల వ్యూహం తదితరాలతో సతమతమౌతుంటే, మరొక వైపు వైసిపి సృష్టిస్తున్న అడ్డంకులు, చికాకులతో చంద్రబాబు ఎక్కువ పోరాటం చేయాల్సివచ్చిందని తెలిపారు. జగన్ రెడ్డి బెంగుళూర్



నుండి హెలికాప్టర్ లో వచ్చి, ఓటువేయకుండా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసాడని దుయ్యబట్టారు. మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ ఎక్కడైనా ఏకగ్రీవాలు అయితే, అక్కడి వారికి యం.యల్.ఎ. టికిట్ యివ్వనన్న జగన్ రెడ్డి, మాటకు కట్టుబడే వాడైతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా పోటీచేయకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, పట్టణ టిడిపి కార్యదర్శి సట్టు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బోడేపూడి రేవతి, సీనియర్ నాయకులు చెరుకూరి కృష్ణారావు, వేల్పులకొండ, చెన్నం స్వామి, మహిళా నాయకురాలు మేడిపల్లి రాణి మాట్లాడుతూ కూటమి విజయం పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు పాశం రామనాథం, వాసిరెడ్డి ప్రకాశరావు, మధిర పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి, పోతినేని కోటేశ్వరరావు, గడ్డం మల్లికార్జునరావు, కేశవపట్నం రామయ్య, తిరపతి కృష్ణమూర్తి , అనుమోలు సతీష్ , బోడేపూడి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఈశ్వర్, చటారి ముసిలి గద్దల నరసింహారావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



ఎర్రుపాలెం ప్రజాజ్యోతి : డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నుండి ఎర్రుపాలెం ఆంధ్ర బోర్డర్ వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం పనుల సర్వేను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా మధిర నుండి ఎర్రుపాలెం ఆంధ్ర బోర్డర్ వరకు ఇప్పుడు ఉన్న డబల్ రోడ్డును నాలుగు రోడ్ల నిర్మాణంతో చేస్తున్నారని తెలిపారు. మీనవోలు గ్రామం వద్ద జరుగుతున్న సర్వేను పరిశీలించినట్లు తెలిపారు.దీనికి సుమారు 110 కోట్లు రూపాయలు బట్టి విక్రమార్క మంజూరు చేశారని విస్తరణ పనులు త్వరలో మొదలకానున్నాయని తెలిపారు మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలు బీటి రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలియజేశారు

పుస్తక జ్ఞానానికి ప్రయోగాత్మక రూపం..

విద్యార్థుల సైన్స్ మ్యూజియం సందర్శన

జిల్లా సైన్స్ మ్యూజియం సందర్శించిన గ్లోబల్ రెయిన్ బో విద్యార్థులు

ఆకట్టుకన్న నమునాలు..ఆసక్తి పెంచిన ప్రయోగాలు

పాలేరు ఆర్.సీ నవంబర్04 ప్రజా జ్యోతి ఖమ్మం నగరంలోని సైన్స్ మ్యూజియంను బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలకు చెందిన విద్యార్థులు సందర్శించారు. పాఠశాలలో తొమ్మిది, పదో తరగతులకు చెందిన మొత్తం 80 మంది విద్యార్థులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు, ఆధునిక పరికరాలు, వాటి పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నారు.తరగతి గదుల్లో పుస్తకాల ద్వారా నేర్చుకున్న సైన్స్ పాఠాలను ప్రత్యక్షంగా చూడటంతో విద్యార్థులు ఎంతో ఆసక్తి, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. శాస్త్రీయ అంశాలను ప్రయోగాల ద్వారా అర్థం చేసుకోవడంతో పాటు వాటి వెనుక ఉన్న సూత్రాలను తెలుసుకునే అవకాశం వారికి లభించింది.ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి రచ్చ శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్లు ఆదిత్య కుమార్, నవీన్ కుమార్ విద్యార్థులకు పలు శాస్త్రీయ అంశాలను వివరించారు. బ్లాక్ హోల్ కాన్సెప్ట్, ఇన్ఫినిటీ వెల్, డెప్త్ పర్సెప్షన్, ఫ్లోటింగ్ బాల్, సెంట్రిపిటల్ ఫోర్స్,



సెంట్రిఫ్యూగల్ ఫోర్స్ వంటి అంశాలను ప్రయోగాల ఆధారంగా వివరించి వాటి పనితీరును తెలియజేశారు.అదేవిధంగా ప్రాక్సినోస్కోప్, న్యూటన్ క్రెడిల్, యాంటీ గ్రావిటీ డబుల్ కోన్, మానవ శ్వాస వ్యవస్థకు సంబంధించిన నమూనాలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రయోగాన్ని ఆసక్తిగా పరిశీలించిన విద్యార్థులు తమకు కలిగిన సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. మొత్తంగా విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి కలిగేలా మ్యూజియం సందర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు సైదులు, రాంబాబు, ఉపేందర్ పాల్గొన్నారు.



ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

బియ్యం కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రతి బియ్యం విక్రయ కేంద్రంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి

బీపీటీ, కేఎన్ఎం రకాలు కిలో రూ.66, ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79

నిబంధనలు ఉల్లంఘిస్తే సరుకును స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం

బియ్యం ధరల నియంత్రణపై సంబంధిత అధికారులు, లీగల్ మెట్రోలజి, మిల్లర్లు, హోల్ సేల్,రిటైల్ విక్రయదారులతో సమీక్ష

నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని, బియ్యం కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లాలో బియ్యం ధరల నియంత్రణ, సరఫరా వ్యవస్థ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, లీగల్ మెట్రోలజి,మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ విక్రయదారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ బియ్యం నిత్యావసర వస్తువని,ప్రజలకు నిర్ణీత ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో బియ్యం విక్రయించే ప్రతి దుకాణంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను స్పష్టంగా తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి ఏ పరిస్థితుల్లోనూ బియ్యం విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ. 66, ఆర్ఎన్ఆర్.,తెలంగాణ సోనా రకం బియ్యం కిలో రూ. 74,హెచ్ఎంటీ,జేఎస్ఆర్ రకం బియ్యం కిలో రూ. 79గా రిటైల్ విక్రయ ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరలను ప్రతి రిటైల్ వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.బియ్యం మిల్లర్లు,హోల్‌సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులందరికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలపై స్పష్టమైన సమాచారం అందించాలని, సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో బియ్యం నిల్వలు, సరఫరా, విక్రయాలపై అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. బియ్యం కృత్రిమ కొరత సృష్టించడం,నిల్వలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం,అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని వ్యాపారులకు సూచించారు. వ్యాపారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలను ఉల్లంఘించి బియ్యం విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమంగా నిల్వలు దాచిపెట్టినా వెంటనే సరుకును స్వాధీనం చేసుకొని వేలం వేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో బియ్యం ధరల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మిల్లర్ల నుంచి రిటైల్ వ్యాపారుల వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అమలయ్యేలా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డి ఎం సివిల్ సప్లయ్ మల్లికార్జున బాబు,లీగల్ మెట్రోలాజి అధికారి,సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు,హోల్ సేల్,రిటైల్ విక్రయదారులు, శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు శీనన్న ఆత్మీయ భరోసా.

పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000/ వేల రూపాయల ఆర్థిక సాయం.

కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఆర్.సీ నవంబర్ 04ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల చనిపోయిన కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న శీనన్న ఆత్మీయ భరోసా 10 వేల రూపాయల ఆర్థికసాయం బుధవారం మృతుల కుటుంబాలకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అందించారు. జీళ్ళచెరువు, నేలపట్ల, కోక్యాతండ, గట్టుసింగారం, రాజుపేట, రాజుపేట బజార్, మంగళ్ తండా, నాయకన్ గూడెం, పాలేరు, గురువాయిగూడెం, నరసింహులగూడెం, సంధ్య , పోచారం, గంగ బండ తండ, మల్లేపల్లి, పెరిక సింగారం, హిరమంతండ, గొర్రెల పాడు తండా, మల్లాయిగూడెం, భగత్ వీడు తండా, గైగొల్లపల్లి, ఎర్రగడ్డ తండా, కిష్టాపురం చేగొమ్మ, కూసుమంచి గ్రామాలలో 48 పేద కుటుంబాలకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 10,000/– వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బానోతు శ్రీనివాస్ నాయక్, సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి సరోజిన్ రెడ్డి ,మెక్క ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచులు కొండ కృష్ణవేణి,నూకల శోభన్ బాబు, హాలా వత్ వీరన్న ,వడిత్య పుష్ప, మేడేపల్లి విజయ, రాజమ్మ తెల్ల మక్కల భవిత, కందునూరి మంగమ్మ, అజ్మీర ఆమని, భానోత్ సరస్వతి, బాధావత్ నరేష్ కంచరి సైదమ్మ ,భానోతు నాగేశ్వరరావు, కల్కిని శ్రీలత, సల్వాది గురుమూర్తి ,బుర్ర కృష్ణ, మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, చాట్ల పరశు రాం, బారి వీరభద్రం , జర్పుల శ్రీనివాస్ నాయక్, బాణోత్ సత్యం , మండల సోషల్ మీడియా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, చిలక బత్తిని రామారావు బాబు నాయక్ మంచం నాయక్ కిషోర్ నాయక్ రాములు నెల్లూరు వీరభద్రం వీరారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, రాములు వివిధ గ్రామాల గ్రామ శాఖ





8వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...

మంత్రి పొంగులేటి సహకారంతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత:

మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8వ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కోటనారాయణపురం బ్రిడ్జి నుంచి మైసమ్మ తల్లి ఆలయం వరకు చేపట్టనున్న బీటీ/సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించారు. 8వ డివిజన్ కౌన్సిలర్ సంగాని సుశీలమ్మ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గతంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బైరు హరినాథ్ బాబు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న 8వ డివిజన్ కౌన్సిలర్ సంగాని సుశీలమ్మ చొరవను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగాని వెంకటేష్, కందుకూరి వెంకటనారాయణ, 13వ డివిజన్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట రవి, మేరుగు రమేష్, 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కనకం నాగేశ్వరరావు, కాల్వ శ్రీను, షేక్ రషీద్, దగ్గుపాటి మల్లయ్య, రవి, ముదిగొండ రమేష్, ముత్తయ్య, నరేష్ అయ్య, తాళ్లూరి నవ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఆర్టీసీ మహిళా కండక్టర్ ప్రవళిక మృతి..

మణుగూరు : మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) చికిత్స పొందుతూ కన్నుమూయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. విధి నిర్వహణలో ఆమెపై జరిగిన అనూహ్య దాడి చివరికి ప్రాణాలు కోల్పోయేలా చేయడం తోటి ఉద్యోగులను కలచివేసింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ప్రవళిక అకాల మరణం పట్ల ఆర్టీసీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు తీవ్రగ్రాన్ని వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.విధి నిర్వహణలో ఉన్న మహిళా ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని, దోషిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రైతు భరోసా పేరుతో సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మండల వ్యవసాయ అధికారి ఎం రాధ హెచ్చరిక.

అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దు



నెలకొండపల్లి, నవంబర్ 4 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసాను సైబర్ నేరగాళ్ళు సొమ్ము చేసుకోవాలని చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ఎం రాధ ఒక ప్రకటనలో రైతును హెచ్చరిం చారు. ఆమె మాట్లాడుతూ రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ అయినట్లు కొంతమంది రైతులకు సందేశాలు వస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె రైతులకు సూచించారు. రైతు భరోసాకు సంబంధించిన డబ్బులు జమ అయినట్లు తెలంగాణ ప్రభుత్వం పేరుతో కొందరికి మెసేజ్‌లు వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ తరహా సందేశాలు పంపలేదని స్పష్టం చేశారు.రైతులు ఇటువంటి సందేశాల్లో వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని సూచించారు. అలాగే ఎవరికీ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వెల్లడించవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

తుఫాను బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

అరనాబు, మురస తుఫానులతో వరి పత్తి పంటలకు తీవ్ర నష్టం-క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన సీపీఎం నాయకులు



కల్లూరు, నవంబర్ 04 : ప్రజా జ్యోతి ఇటీవల స్తంభించిన ఆర్ నాట్ తుఫాను తాజాగా మురస తుఫాను ప్రభావంతో కల్లూరు మండలంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని దెబ్బతిన్న వారి పత్తి పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. మురస తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని చెరువు లింగాల యజ్ఞ నారాయణపురం గ్రామాల్లో నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో రైతుల పూర్తిస్థాయిలో పంటలు సాగు చేయలేకపోయారని అష్ట కష్టాలు పడి సాగు చేసిన కొద్దిపాటి పంట కూడా తుఫాను ప్రభావంతో నేలపాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయించాలని నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి తగిన పరిహార అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా దళారుల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు తన్నీరు కృష్ణార్జునరావు రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సామినేని హనుమయ్య, ముదిగొండ అంజయ్య, రైతులు ముంత మాధవరావు, మండేపూడి చిన్న నాసరయ్య మోదుగు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పేరుతో సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి హెచ్చరిక.

అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దు



పాలేరు ఆర్.సీ నవంబర్04 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసాను సైబర్ నేరగాళ్ళు సొమ్ము చేసుకోవాలని చేస్తున్నా రని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి ఒక ప్రకటనలో రైతును హెచ్చరిం చారు. ఆమె మాట్లాడుతూ రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ అయినట్లు కొంతమంది రైతులకు సందేశాలు వస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె రైతులకు సూచించారు. రైతు భరోసాకు సంబంధించిన డబ్బులు జమ అయినట్లు తెలంగాణ ప్రభుత్వం పేరుతో కొందరికి మెసేజ్‌లు వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ తరహా సందేశాలు పంపలేదని స్పష్టం చేశారు.రైతులు ఇటువంటి సందేశాల్లో వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని సూచించారు. అలాగే ఎవరికీ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వెల్లడించవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఏఓ వాణి కోరారు.

గ్రీన్ ఫీల్డ్ హైవేపై వరస ప్రమాదాలు

వేంసూరు సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బోలోరో



వేంసూరు నవంబర్ 4 ప్రజాజ్యోతి గ్రీన్ ఫీల్డ్ హైవేపై వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి మరి ముఖ్యంగా వేంసూర్ సమీపంలోనే చాలా ప్రమాదాలు ఇప్పటివరకు చోటు చేసుకున్నాయి దీనికి అధిక వేగమే కారణం అలాగనే తెల్లవారుజామున ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని బొలెరో వాహనం వేగంగా ఢీకొట్టింది దీంతో బొలెరో నడుపుతున్న డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్రేన్ సహాయంతో బొలెరో వాహనాన్ని తొలగించారు రోడ్డు సైడ్ కి ఆగి ఉన్న లారీ పెట్టడం వల్ల దూరం నుండి వేగంగా వస్తున్న బొలెరో వాహనం లారీని ఢీకొట్టింది మరియు నిద్రమత్తు కారణం అని స్థానికులు భావిస్తున్నారు

బేతుపల్లి చేపల చెరువులో ఏడుగురు జాలర్లు... ఆందోళనలో గ్రామస్తులు

ముగ్గురుని కాపాడిన ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం

మరో 4 గురుని కాపాడటానికి వెళ్లగా బోట్లు గల్లంతు ,11 మంది ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం గల్లంతు



సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి) మురసు తుఫాన్ కారణంగా మండల పరిధిలోని బేతుపల్లి చెరువు లోకి విపరీతంగా వరదరావడంతో, మత్స్యకారులు చేపలు బయటకు పోకుండా ఉండేందుకు అలుగు దగ్గర వలలు ఏర్పాటు చేసేందుకు 5గురు వ్యక్తులు మెస్ దగ్గరికి వెళుతుండగా, ఒక్కసారిగా వరద ఉద్రత పెరగటంతో ఎటు వెళ్లలేక,నిచ్చల స్థితిలో అక్కడే ఉండిపోయారు. వారిని తీసుకొచ్చేందుకు రెండు తేప్పలు వేసుకుని మరో ఇద్దరూ వారి దగ్గరికి వెళ్లి చిక్కుకున్నారు. క్షణ,క్షణానికి వరద పెరగడంతో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం రెండు బోట్లు సహాయంతో 11 మంది,వారిని తీసుకువచ్చేందుకు వెళ్లి ముగ్గురిని బయటకు తీసుకొచ్చారు. మళ్లీ బోట్లు వేసుకొని వాళ్ళని మిగిలిన నలుగురు జాలర్లను తీసుకువచ్చేందుకు వెళుతుండగా ఒక్కసారిగా వరద ఉధృత పెరగటంతో బోట్లు వరదలో బోట్లు తిరగబడి, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు కొట్టుకుపోయారు. అక్కడ ఉన్న ముగ్గురు 4 జాలర్ల పరిస్థితి ఏమైందో, ఎస్ డి ఆర్ ఎఫ్ వాళ్ల బోట్లు ఎక్కడ ఉన్నాయో ,అంత అయోమయంగా ఉంది. ఎటు చూసినా చీకటమయం కావడంతో పోలీస్ సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి ఏమి కాకూడదని జాలర్లు వాపోతున్నారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాలు అందరూ చెరువు దగ్గరే వేచి చూస్తూ ఉన్నారు. ఏ ఒక్కరి ప్రాణహాని జరగకుండా ఉండాలని ప్రతి ఒక్కరూ వేడుకుంటున్నారు.

వరద నీటితో వేశ్యకాంతల చెరువు

వరద ఉధృతిలోకి దిగి బాధితులకు అండగా ఎమ్మెల్యే రాగమయి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల రెండో అంతస్తు వరకు వరద, బాధితులను సురక్ష ప్రాంతాలకు తరలింపు

నడుములోతు నీటిలో పర్యటన.. రాత్రంతా సహాయక చర్యల పర్యవేక్షణ



సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి) వేశ్యకాంతల చెరువు వరద ఉధృతి సత్తుపల్లిలో కలకలం రేపింది. చెరువు కట్టపై నుంచి పొంగిపొర్లుతున్న నీరు దిగువ ప్రాంతాలను ముంచెత్తడంతో వేశ్యకాంతల ఆయకట్టు ప్రమాదంలో పడింది. సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ నివాస సముదాయాల్లో రెండో అంతస్తు వరకు వరద నీరు చేరడంతో పరిస్థితి భయానకంగా మారింది. పంట పొలాలు నీటమునిగాయి. ఇళ్లను వరద చుట్టుముట్టడంతో కుటుంబాలు ప్రాణభయంతో రక్షించాలంటూ ఆర్తనాదాలు చేశాయి.వరద వస్తుందని వెనక్కి తగ్గలేదు, బాధితులున్న చోటుకే వెళ్లారు. పరిస్థితి తీవ్రత తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నేరుగా వరద ప్రాంతానికి చేరుకున్నారు. నడుములోతు నీటిలోకి దిగి బాధితుల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తూ రక్షణ చర్యలను వేగవంతం చేశారు.

ప్రాణరక్షణే ప్రథమ ప్రాధాన్యం

వరదలో చిక్కుకున్న కుటుంబాలను బయటకు తీసుకొచ్చేందుకు లారీలు, ట్రాక్టర్లను రంగంలోకి దించారు. పార్టీ శ్రేణులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు. వరద ఉధృతి నిమిషనిమిషానికి పెరుగుతున్న నేపథ్యంలో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగించారు. వరదలో చిక్కుకున్న కుటుంబాల ఆర్తనాదాల మధ్య ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూమ్ నివాసాల సమీపంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రతి కుటుంబాన్ని సురక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో నిలిచారు. ఒకవైపు ఉప్పొంగుతున్న వరద.. మరోవైపు ప్రాణభయంతో ఎదురుచూస్తున్న బాధిత కుటుంబాలు.. ఈ విపత్కర పరిస్థితుల్లో ఎమ్మెల్యే స్వయంగా వరదలోకి దిగి సహాయక చర్యలకు నాయకత్వం వహించడం అక్కడి పరిస్థితి తీవ్రతను తెలియజేసింది.

బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు :ఎస్సై జి, నరేష్



చింతకాని నవంబర్ 04ప్రజాజ్యోతి (ప్రతినిధి) దీపావళి పండుగ సందర్భంగా చింతకాని మండలంలోని వివిధ గ్రామాల్లో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయదలచిన వ్యాపారులు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు, లైసెన్సులు పొందాలని చింతకాని ఎస్సై జి నరేష్ సూచించారు. అనుమతులు పొందిన వ్యాపారులు మాత్రమే అధికారులు నిర్ణయించిన ప్రదేశాల్లో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బాణసంచా విక్రయాల సమయంలో ప్రభుత్వ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా,అక్రమంగా బాణసంచా నిల్వ చేసినా, విక్రయించినా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యాపారులు నిబంధనలను పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీస్‌శాఖకు సహకరించాలని ఎస్సై జి నరేష్ విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ చర్యలు

16 వార్డులో డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి



కల్లూరు, నవంబర్ 04 : ప్రజా జ్యోతి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి అధికారం చర్యలు చేపట్టారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య దయానంద విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ నేతృత్వంలో 16వ వార్డులో డ్రైనేజీ పనులు చేపట్టారు వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో మురుగునీటి కాలువల్లో పనులు ప్రారంభించారు. వార్డులో మురుగునీరు నిల్వ ఉండకుండా సక్రమంగా ప్రవహించేలా కాలువలను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నారు దీంతో స్థానికులు ప్రజలకు డ్రైనేజీ సమస్యల నుంచి ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేయబడుతూ మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



పాలేరు ఆర్.సి నవంబర్04 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పడిపోయిన పొలాల నుండి నీటిని తీసివేయాలని , పనలను నిలబెట్టి కట్టుకోవాలని సూచించారు. గింజలు పూర్తిగా తయారై నీటిలో మునిగి ఉంటే మొలకెత్తే అవకాశం ఉంటుందని , దీనిని నివారించడానికి, ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలనీ ,ఈ విధంగా చేయడం వల్ల గింజ మొలకెత్తకుండా ఉంటుందని రైతులకు సూచించారు. వర్షం తగ్గిన వెంటనే వరి పైరు పై ప్రాపికోనజోల్ మందును పిచికారి చేయడం వల్ల కాటుక తెగులు రాకుండా నివారించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి నవీన్ రైతులు పాల్గొన్నారు.

తిరుమలాపురంలో రేకుల ఇళ్లు ధ్వంసం.. పాములు, తేళ్ల భయంతో నిరుపేదల నరకయాతన!





ఈదురుగాలులు, వర్షాలకు ఎగిరిపోయిన పైకప్పులు

రెండో విడత 'ఇందిరమ్మ ఇళ్లలో' మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

అనర్హులను తొలగించి, నిజమైన అర్హులకే న్యాయం చేయాలి

ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ వీరబాబు

చింతకాని నవంబర్ 4 ప్రజాజ్యోతి : మండలంలోని తిరుమలాపురం గ్రామంలో నిరుపేద కుటుంబాల నివాస గోస వర్ణనాతీతంగా మారింది. సరైన పక్కా ఇళ్లు లేక, అరకొర వసతులతో రేకుల ఇళ్లలోనే కాలం వెళ్లదీస్తున్న పేదలపై ప్రకృతి కన్ను కుట్టింది. ఇటీవల వీచిన భారీ ఈదురుగాలులు, అకాల వర్షాలకు రేకుల పైకప్పులు ఎగిరిపోయి ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో బాధితులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఉపసర్పంచ్ గోగుల నాగమణి, గ్రామ నాయకుడు గోగుల నరసింహారావుతో కలిసి చింతకాని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకులు..

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ... వర్షకాలంలో ఇంట్లోకి నీరు చేరుతుండగా, మరోవైపు రాత్రివేళల్లో చిమ్మ చీకటిలో పాములు, తేళ్లు వంటి విషసర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని తెలిపారు. ముగ్గురు, నలుగురు చిన్న పిల్లలతో కూడిన పేద కుటుంబాలు రాత్రంతా నిద్రలేకుండా భయంతో అల్లాడిపోతున్నాయని, ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్న దీనస్థితి నెలకొందని వివరించారు.

గ్రామసభ నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రెండో విడత 'ఇందిరమ్మ ఇళ్ల పథకం'లో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితి తీవ్రతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అనర్హులను జాబితా నుంచి తొలగించి, గ్రామసభ ద్వారా పారదర్శక విధానంలో నిజమైన అర్హులైన నిరుపేదలను ఎంపిక చేసి తక్షణమే న్యాయం చేయాలని ఎంపీడీవోను వేడుకున్నారు.

ముదిరాజ్‌లను బీసీ--ఏలో చేర్చవద్దు!

చేరిస్తే అత్యంత వెనుకబడిన కులాలకు తీవ్ర అన్యాయం

బురహన్‌పురం గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ తీర్మానం

ఖమ్మం : ముదిరాజ్ కులాన్ని బీసీ--ఏ వర్గంలో చేర్చే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని బురహన్‌పురం గంగపుత్ర సంఘం నూతన కమిటీ డిమాండ్ చేసింది. ముదిరాజ్‌లను బీసీ--ఏ వర్గంలో చేర్చకూడదని కోరుతూ సంఘం కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. బురహన్‌పురం గంగపుత్ర సంఘం నూతన కమిటీ తొలి కార్యవర్గ సమావేశం బుధవారం అధ్యక్షులు జీజుల శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంలోని నాయకులు ముదిరాజ్‌లను బీసీ--ఏ వర్గంలో చేర్చుతామని ఇస్తున్న హామీలు, వాగ్దానాలను కార్యవర్గం తీవ్రంగా ఖండించింది ప్రస్తుతం బీసీ--ఏ వర్గంలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాలకు సామాజికంగా, విద్యాపరంగా తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అత్యధిక సంఖ్యాకులైన ముదిరాజ్‌లను ఈ వర్గంలో చేర్చడం వల్ల ఇప్పటికే అందులో ఉన్న వెనుకబడిన కులాల హక్కులు, అవకాశాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను విరమించు కోవాలని ప్రస్తుతం బీసీ--ఏ వర్గంలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాల ప్రయోజనాలను కాపాడాలని కార్యవర్గం ఏకగ్రీవంగా కోరింది. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు జీజుల శంకరయ్య, కార్యదర్శి పెద్దపల్లి సుధాకర్, కోశాధికారి డోలి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు పెద్దపల్లి సోమయ్య, గౌరవ సలహాదారు పాకాల ఉపేందర్, ఉపాధ్యక్షులు పిల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

కండక్టర్ ప్రవళిక మృతి.. కుటుంబానికి అండగా ప్రభుత్వం

హైదరాబాద్: భద్రాద్రిలో బస్సులో చిల్లర విషయంలో జరిగిన గొడవలో ప్రయాణికురాలు తోసేయడంతో తీవ్రంగా గాయపడిన కండక్టర్ ప్రవళిక చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ ఘటనపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు.

ఊరుమడ్లలో బొంగు నరసింహ గౌడ్ దశదిన కర్మకు హాజరైన డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,దైదా రవీందర్

నల్లగొండ : నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగు శంకరయ్య గౌడ్ సోదరుడైన కే.శే. బొంగు నరసింహ గౌడ్ (మరణం: 20-10-2025) ఇటీవల మృతి చెందడంతో, వారి స్వగృహంలో దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లితెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ లి హాజరయ్యారు. బొంగు నరసింహ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి, చేతులు జోడించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో గుత్తా అమిత్ రెడ్డి మమేకమయ్యారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె...

23వ రోజు సమ్మెలో భాగంగా వీరనారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు.. ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్.

ఆదిలాబాద్ :- నిర్మల్ జిల్లా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎన్‌హెచ్‌ఎం (ఎన్ హెచ్ ఏం) ఉద్యోగులు స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె బుధవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎన్‌హెచ్‌ఎం వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మెహిదీపట్నం హోటల్లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ : మెహిదీపట్నం కింగ్స్ రెస్టారెంట్లో రాత్రి 11:40 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. నూడుల్స్ తయారుచేసే ప్రాంతంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. లంగర్ హౌస్, అంబర్‌పేట నుంచి ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో ఘటన జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు.

నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరు

కేఏ పాల్, ప్రజాశాంతి పార్టీ

హైదరాబాద్ : అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో ట్రంప్ ఓటమితో ప్రపంచానికి మేలు జరుగుతుంది. యుద్ధ పిపాసులుగా ఉండే నేతలకు ఓటమే ఎదురవుతుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కెఏ పాల్ అన్నారు. ఇజ్రాయెల్లో నెతన్యాహూ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇరాన్ యుద్ధం ఆపకపోతే మాజీ స్పీకర్గా మారతావు అంటూ స్పీకర్ మైక్ జాన్సన్ను హెచ్చరించాను. కళ్లు నెత్తికెక్కిన రాజకీయ నేతలు ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. నేటి ప్రపంచంలో ట్రంప్ కంటే పవర్ఫుల్ నేత ఎవరూ లేరు. ఎన్ని బెదిరింపు కాల్స్ వచ్చినా నేను ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ వచ్చాను. ఇది మన దేశంలో ముఖ్యమంత్రులు, నేతలకు కూడా హెచ్చరికే. మతం పేరుతో గొడవలు పెట్టేవారికి ఇదే నా హెచ్చరిక. బైబిల్ పంచినందుకు మహిళలపై దాడి చేస్తే.. వారిని ఇప్పటికీ అరెస్ట్ చేయలేదు. నేను భారత్ కి తిరిగి వస్తా ఒక్కొక్కరి తాట తీస్తా. నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

మురసు తుపాను ప్రభావంతో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు

చిలకలూరిపేటలో జాతీయ రహదారిపైకి చేరిన వరద నీరు

విజయవాడలో 10 గంటలుగా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

బుడమేరుకు మళ్లీ వరద వస్తుందని ప్రజల్లో భయాందోళనలు

చిలకలూరిపేట : పట్టణంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జాతీయ రహదారిని వరద ముంచెత్తడంతో పాటు, పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. అయితే, అధికారులు ముందుజాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు మరోవైపు, విజయవాడ నగరాన్ని కూడా వర్షం ముంచెత్తింది. గత 10 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో నగరంలోని అనేక కాలనీలు, బస్తీలు జలమయమ య్యాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. గత అనుభవాల నేపథ్యంలో, బుడమేరు వాగుకు మళ్లీ వరద పోటెత్తుతుందేమోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యలపై దృష్టి సారించింది

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు : విజయ రమణారావు

సుల్తానాబాద్ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్ద ని ప్రభుత్వ విప్పు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం సుద్దాల, అల్లిపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..